www.sakshieducation.com

# సాంఘీక శాస్త్రం నమూనా ప్రశ్న పత్రం – I SET-I

## పేపర్ - II

## పార్ట్ ఎ & బి

**X class**

సమయం: **2:45** గం॥లు                                                     గరిష్ఠ మార్కులు: 40

సాధారణ సూచనలు:

(I) ఈ ప్రశ్నాపత్రంలో మూడు **(i, ii, & iii)** సెక్షన్‌లున్నాయి.

(II) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(III) సెక్షన్ –**iii** లో అంతర్గత వెసలుబాటు కలదు.

(IV) మీ కివ్వబడిన 2.45 ని॥ సమయంలో 15ని॥ సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కెటాయించబడింది.

### పార్ట్ – A (Max. Marks: 35)

విభాగం – **I**                                                     **7 × 1 = 7**

సూచనలు:

(I) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(II) ప్రతి ప్రశ్నకు 1 మార్కు


(III) సమాధానము 1 లేదా 2 వాక్యాలలో వ్రాయుము

1 వర్సయిల్స్ ఒప్పందం ఎందుకు ఏర్పాటు చేశారు?

2. చైనాలో మే 4 ఉద్యమానికి గల కారణమేమిటి?

3. హరిత విప్లవం యొక్క ప్రధాన ఉద్దేశ్యాలేవి?

క్రింది గ్రాఫ్ పరిశీలించి 4 నుండి 7 ప్రశ్నలకు జవాబులు వ్రాయుము



Source: Lesser RB et al State of the World 1999 A World Watch report on Progress towards a Sustainable Society (London Earthscan publication, 1999).

www.sakshieducation.com

4. క్రింది గ్రాఫ్ ఏం తెలుపుతుంది.
5. ఏ శతాబ్దంలో యుద్ధమరణాలు తక్కువగా ఉన్నాయి?
6. 17వ శతాబ్దంలో ప్రతి 1000 మందికి ఎన్ని యుద్ధ మరణాలు సంభవించాయి.
7. 1900–1999 మధ్య కాలంలో యుద్ధ మరణాలు పెరగడానికి గల కారణాలు రెండింటిని వ్రాయుము

విభాగం – **II** **6 × 2 = 12**

సూచనలు:

**(I)** అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

**(II)** ప్రతి ప్రశ్నకు 2 మార్కు

**(III)** సమాధానము 4 లేదా 5 వాక్యాలలో వ్రాయుము

8 తెలంగాణ రాష్ట్ర అవుట్‌లైన్ పటమును గీయండి.
9. ప్రస్తుకాలంలో అవినీతిని అంతంచేయటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవి?
10. ఇటీవలికాలంలో జాతీయ పార్టీ ప్రాంతీయ పార్టీలు కలిసి రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాయి? ఎందువలన?
11. ప్రచ్ఛన్న యుద్ధం లక్షణాలు వ్రాయండి.
12. అసోం ఉద్యమము మరియు తెలంగాణ ఉద్యమము మధ్యగాల తేడాలు వ్రాయుము
13. క్రింది పట్టికను విశ్లేశించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నికర సాగు విస్తీర్ణంను గురించి ఒక పేరా గ్రాఫ్ వ్రాయుము

నికర సాగు విస్తీర్ణం లక్షహెక్టారులో 2007

| ప్రాంతం | బావులు | కాలువలు | చెరువులు | ఇతరములు |
|---|---|---|---|---|
| ఆంధ్ర | 5 | 13 | 2.5 | 2.5 |
| తెలంగాణ | 14 | 2.5 | 2 | 0.5 |

విభాగం – **III** **4 × 4 = 16**

సూచనలు:

**(I)** అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

**(II)** ప్రతి ప్రశ్నకు 4 మార్కు

**(III)** సమాధానము 8 లేదా 10 వాక్యాలలో వ్రాయుము

**(IV)** ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసలు బాటు కలదు. ఏదేని ఒక దానిని ఎన్నుకొని సమాధానము వ్రాయుము.

14. నెహ్రూ ప్రవేశపెట్టిన ప్రధాన ఆర్థిక మరియు సాంఘీక మార్పులేవి?



www.sakshieducation.com

లేదా

భారత పార్లమెంటరీ వ్యవస్థ లక్షణాలు వివరింపుము

15. ప్రపంచ శాంతి పరిరక్షణలో అలీనోద్యమ పాత్రను వ్రాయుము

మీ నివాస ప్రాంతంలో ఉన్న వైన్/సారా దుకాణం మూసివేయమని తెలుపుతూ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్‌కు లేఖ వ్రాయుము.

16. క్రింది పేరాగ్రాఫ్‌ను చదివి అర్థం చేసుకొని వాఖ్యానించుము.

ఈ ఆనకట్టల వల్ల ముంపునకు గురైన ప్రాంతాలలోని ప్రజలకు, చెట్లకు, పొలాలకు, జంతువులకు ఏమయ్యిందని ఎవరూ అడగలేదు. ఈ ఆనకట్టల నిర్మాణంలో కోల్పోయిన విశాలమైన సారవంత భూ భాగాల గురించి, నష్టపోయిన చెట్లు, జంతుజాలం గురించి, నిర్వాసితులైన ప్రజల గురించి ఎవరూ పట్టించుకోలేదు. నిర్వాసితులైన ప్రజలు వెళ్లటానికి ఎక్కడా చోటు లేదు, వాళ్లకి ఎటువంటి నష్టపరిహారమూ ఇవ్వలేదు, ఒకవేళ ఇచ్చినా అది నామమాత్రంగానే ఉంది. పెద్ద ఆనకట్టల వల్ల దేశ ప్రజలకు ఒనగూడే విస్తృత ప్రయోజనాల ముందు ఈ సమస్యలు చిన్నవని చాలామంది భావించారు.

(లేదా)

జర్మనీలో ప్రజలను ఇప్పుడు ఎటువంటి చట్టబద్ధ విధానం లేకుండానే అరెస్టు చెయ్యవచ్చు, ఇష్టమెచ్చినట్టు హింసా శిబిరాలలో ఉంచవచ్చు, నిర్బంధ శిబిరాలకు తరలించవచ్చు, లేదా దేశం నుంచి బహిష్కరించ వచ్చు. ఎదురులేని అధికారాన్ని పోలీసు దళాలు సమకూర్చుకున్నాయి.

17. క్రింది ప్రాంతాలను మీకివ్వబడిన ప్రపంచపటంలో గుర్తించుము

ఎ. 1. పోలాండ్ 2. సైయాజ్‌కెనాల్

3. మొదటి ఆఫ్రికా, ఆసియా సదస్సు జరిగిన ప్రాంతం 4. పారిస్

(లేదా)

బి. 1. అంతర్జాతీయ న్యాయస్థానం గల నగరం 2. టర్కీ

3. చిప్కో 4. టోక్యో

## పార్ట్ – B

సమయం: 30 ని మార్కులు: 05

**సూచనలు:**

**(I)** అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

**(II)** ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు

**(III)** ప్రతి ప్రశ్నకు నాలు **(A, B, C & D)** సమాధానాలు ఇవ్వబడినాయి సరియైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో



www.sakshieducation.com

www.sakshieducation.com

1. రెండవ ప్రపంచ యుద్ధంలో తీవ్రంగా నష్టపోయిన దేశాలు ( )
   1. ఉత్తర అమెరికా దేశాలు  2. దక్షిణ అమెరికా దేశాలు
   3. యూరోపియన్ దేశాలు  4.ఆఫ్రికా దేశాలు
2. మొదటి అంతర్జాతీయ సంస్థ ( )
   1. నానజాతి సమితి  2. ఐక్యరాజ్య సమితి  3. అలీనోద్యమము  4. సార్క్
3. క్రింది వానిలో ఫాసిస్టు దేశం కానిది ( )
   1. ఇంగ్లాండ్  2. జర్మనీ  3. జపాన్  4. ఇటలీ
4. బోల్ఫవిక్‌ల డిమాండ్ కానిది ( )
   1. తక్షణ, షరతులు లేని శాంతి  2. భూమిని జాతీయం చేయడం
   3. రైతులకు భూమిని పున:పంపిణీ చేయుట  4. రష్యా గౌరవాన్ని పెంచుటకు యుద్ధాన్ని కొనసాగించుట.
5. నైజీరియా దేశపు ప్రధాన వనరు ( )
   1. వరి  2. పత్తి  3. రబ్బరు  4. చమురు
6. క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించిన వారు ( )
   1. సూభాష్ చంద్రబోస్  2. మహాత్మా గాంధీ
   3. జవహార్ లాల్ నెహ్రూ  4. అనీబిసెంటో
7. లెభాగా ఉద్యమం ప్రారంభించిన వారు ( )
   1. పేదరైతులు  2. మిల్లు కార్మికులు  3. జమిందార్‌లు  4. సైనికులు
8. రాజ్యాంగ సభకు సంబంధించి సరికానిది ( )
   1. రాజ్యాంగ సభ సభ్యులు ప్రత్యక్షంగా ఎన్నుగోబడ్డారు
   2. ప్రావిన్స్‌లు, సంస్థానాలు కలసి సభ్యులను ఎన్నుకున్నారు.
   3. దీనిలో కేవలం 9 మంది మహిళా సభ్యులు  ఉన్నారు
   4. దీనిలో భారత జాతీయ కాంగ్రెస్ అతిపెద్ద పార్ప
9. 1970లలో మొదట సవరణ ద్వారా ర్యాజ్యాంగ ప్రవేశికకు చేర్చిన పదాలు ( )
   1. ప్రజాస్వామ్యం – స్వేచ్ఛ  2. లౌకికనాదం – సామ్యవాదం
   3. సామ్యవాదం – గణతంత్రం  4. లౌకికవాదం – సమానత్వం
10. USSR అధ్యక్షుడు గోర్బచేవ్ ప్రారంభించిన సంస్కరణ ( )
   1. మాల్తోవ్ ప్రణాళిక  2. మార్షల్ ప్లాన్  3. గ్లాస్‌నోస్ఫ్  4. వార్సా ఒప్పందం.

www.sakshieducation.com

www.sakshieducation.com